భార్య
జగదేక సుందరైనా
పరాయి చీరపై
మనసుపడే
భర్త మనస్తత్వం?

# ఇదే ప్రేమ కథ

ఎన్.
రాజేశ్వరి
కథ


''శోభ, శంకర్రావు... ప్రేమించుకున్నారట...'' ''కానీ... అదేదో పెద్ద వింతైనట్లు?''

అయినా... ఈ అణుయుగంలో చెట్టూ చేమా... పురుగూ పుట్రా... ఈగా దోమా... కాకి, హంస.... ఇలా అందరూ అన్నీ ప్రేమికులే... అయితే వాళ్ల ప్రేమలో అద్భుతం ఏముంది?''

అక్కడే... అక్కడేనండి ఉప్పులోనో పప్పులోనో కాళ్లో చేతులో... వేసి వుంటారు. ఇది అందరిలాంటి ప్రేమ కాదుమరి. అదేదో ఝండుబామ్‌లానో... అమృతాంజనంలానో ఘాటుఘాటుగా... ప్రేమండీ. అందుకేగా ఇద్దరు చెట్టాపట్టాలేసుకుని ఇరవై నాలుగ్గంటలు సర్కసులో జంతువుల్లాగా స్కూటర్లమీద, కార్లలోను, ఆటోల్లోనూ, రిక్షాల్లోనూ ఏవీ దొరక్కపోతే కాలినడకన అడ్డమైన పార్కులు బండు టాంకులు... తోటలు... చేలు... ఇలా రోడ్డురోడ్డుకి చెత్తకింద అడ్డదిడ్డంగా తిరగేస్తున్నారట. ఆ నోటా, ఈ నోటా ప్రతినోటా... మనకా అదృష్టం లేదే అని... కుళ్లి కుళ్లి చచ్చేలాగా... ఇంతకీ అంతమందిని కుళ్ల బెడుతున్నారంటే ఎంత గొప్ప ప్రేమికులో మరి?

అసలింతకీ శోభంటే... చిన్నదేంకాదు మరి... కాలేజీ స్టూడెంటూ కాదు. గవర్నమెంటు ఉద్యోగినీ కాదు. అజంతా సుందరిలా అసలే వుండదు. మూడు పదులు దాటిన ముదిత. ఓ మొగుడికి పెళ్లాం. (వాడి ఖర్మకొద్దీ) ముగ్గురు పిల్లలకి తల్లి.

పొట్టిగా, లావుగా, ఎరుపు నలుపు



కాకుండా వెలసిపోయిన పాత సిలిండరులా, వెలవెలబోతూ వుంటుంది. చింపిరిగా విరగబడే వుంగరాల జుట్టుని, ఓ రబ్బరు బాండుతో గుర్రం తోకలా బిగించి... అదుపులో పెట్టడానికి, కట్టి పడేస్తుంది. (తనెలాగో వుండదు కనుక).

మాట్లాడినప్పుడు తలతోపాటు లయబద్ధంగా ఎగురుతూ వుంటుంది. చీరకీ

జాకెట్టుకీ మధ్య నడుం కనబడకుండా (అసలుంటేగా, అంతా పొట్టే) బెడ్డింగుకి బెల్టు చుట్టినట్టు పైటకొంగు చుట్టూ తిప్పి... దోపుకుంటుంది. ఉం(డం ముక్కలా గుం(డటి వి(గహం. ఎగుడు దిగుడుగా అదుపు ఆజ్ఞా లేకుండా పెరిగిన శరీరం. వందమందిని మూకుమ్మడిగగా మం(తించినట్టు చూసెయ్యగల పెద్ద కళ్లు.

ఎదుటివారిని క్షణంలో బోల్తా కొట్టించగల నేర్పరితనం. చాలు... ఈ క్వాలిఫికేషన్లు చాలండీ.. మన శంక(రావులాంటి బడుద్దాయిల్ని బోల్తా కొట్టించడానికి. చదివిన అరడి(గీకి రాని ఉద్యోగంతో... మొగుడి గొ(రెతోక పట్టుకుని తీరని సరదాలతో ఎంతకాలం ఈదగలదు? పైగా ముగ్గురు పిల్లలు. అందుకే శంక(రావులాంటి (పయివేటుగాణ్ణి పట్టుకుని... అవకాశాన్ని వెలగబెడ్తోంది. శంక(రావుదేముంది? పోవటానికి... అసలుంటేగా మిగిలి? ఇంకేముంది జోగీ జోగీ రాసుకున్నారు. రోడ్లనిండా రాల్తోందండీ... కావలసినంత బూడిద.

అయితే శంక(రావు మా(తం... ఇం(దుడు చం(దుడు అసలే కాదు. చిరంజీవి, నాగార్జున అంతకంటే కాదు. శోభన్‌బాబు (కాపు, ఎన్టీఆర్ నడక... అబ్బే... అవన్నీ ఎక్కడ... అన్నీ పోగా మిగిలిన నాలుగు పరకలు... తెల్లగా వెలిసిపోయి.... నూనె జిడ్డుతో పు(రెకి అతుక్కుపోయి, బిక్కుబిక్కుమంటూ వుంటాయి. ముడతలు పడిన మొహంలో వెలిసిపోయిన మీసాలు. పెద్ద కళ్లజోడు... నలగని ఇ(స్త్రీ మడతలే అయినా, ఇన్‌స్టర్ట్ చేసుకోవడంతో, మరింత ఎత్తుగా ఉబ్బికుండ బోర్లించినట్లు కనబడే పెద్ద పొట్ట... స్కూటర్‌మీద కూర్చుంటే ముందుకు తగిలేలాగ. ఏమోబాబు ఇద్దరి పొట్టల్ని ఆ స్కూటరెలా భరిస్తోందో... కాదనకుండా, వదిలెయ్యకుండా ఎటంటే అటు నోరుమూసుకుని ఈడ్చుకుపోతుంది. అయిదు పదులు దాటిన శంక(రావుకి శోభ కొత్తేం కాదు. ఇలాంటి ఎందరినో కాచి వడపోశాడు. కాకపోతే ఈ వయసులో ఇంతకంటే ఎవరూ దొరకరు. ఏదో టైంపాస్...

ఇన్నేళ్ల తర్వాత... ఇంట్లో మనవల్తో సహా (పేమని పంచేశాక... ఇంకా ఏం మిగిలిందని? ఏదో (థిల్... పాటివాళ్లముందు గొప్ప. గర్వం. తనవెంట ఎంత మంది పడితే అంత ఆనందం. అయినా ఆడాళ్లు వాళ్లంతట వాళ్లు వెంటబడితే మన సొమ్మేం పోయింది? కలిసి తిరగడానికి కట్టుబాట్లు, నియమ నిబంధనలు... వె(రిమనుషులు... ఇంతకీ వాళ్లకెవరు దొరకలేదని ఏడుపు. అసూయ. కళ్లు మంట'' అనుకుంటాడు గర్వంగా.

అయినా తను చెప్పే కథల్ని వినడానికి, తనకి నచ్చినట్టు నడవడానికి ఎవరో ఒకరుండాలిగా మరి. పెళ్లాం.... ఛీఛీ... చచ్చినా వినదు. ఎంత పొగరు? ఒకనాడు... వింటేగా... తనంటే లెక్క చేయదు. అందుకే... అందుకే దాని రోగం కుదర్చడానికే... తన కసిలా తీర్చుకుంటాడు.

''ఆ పెద్ద పతి(వతలు, (పవరాఖ్యులు

బతుకంతా కట్టుబడి వుండే భార్య గిట్టకుండా పోతుంది. ఛీ... ఛీ... దండగ మగాళ్లు. ఇంట్లో అందరిముందు ఆడపులిలా విరుచుకుపడింది. ఎన్ని తిట్టినా చెవిటివాడిలా... అన్నీ విని ఆఫీసుకెళ్లిపోయాడు శంకర్రావు. ఇక ఈయన్ని తిట్టి లాభం లేదని... శోభని ఫోనులో తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టింది. తిట్లన్నీ ఓపిగ్గా విన్న శోభ రిసీవరు పెట్టేసి... తనేం మాట్లాడినా చుట్టుప్రక్కల సీట్లవాళ్లకి వినబడుతుందన్న ఉద్దేశ్యంతో ముఖం నల్లగా మాడ్చుకుని ఎవరివైపు చూడకుండా శంకర్రావు ఛాంబరులోకెళ్లిపోయింది. అక్కడివాళ్లు అర్థం అయి అవనట్లు ప్రశ్నార్థకంగా ఒకరి మొహాలొకరు చూసుకున్నారు. లోపల్నుంచి ఏమైనా వినబడతాయేమో అన్న ఆశతో చెవులు రిక్కించి.

నెత్తిమీద పిడుగు పడినట్లు, కుర్చీ జరుపుకున్న శోభ శంకర్రావుమీద ఎగరడం మొదలుపెట్టింది. ''మీ భార్యకసలు బుద్ధుందా? ఇదాఫీసన్నైనా లేకుండా ఇష్టం వచ్చినట్లు తిట్టెయ్యడానికి? బొత్తిగా వంటింటి కుందేలు. మీకంత ఇష్టం లేకపోతే నాతో తిరగడం మానెయ్యండి. అంతేగానీ మీ ఆవిడతోటీ, అబ్బాయితోటీ, మనవడితోటీ, పనివాళ్లతోటీ తిట్టించవలసిన అవసరం లేదు'' అలా ఎడాపెడా వాయించేసింది. శంకర్రావుకి ఆరోజు పొద్దున్నుంచి అన్నీ డిస్కషన్లే.

తెలివిగలవాడు, అనుభజ్ఞుడు... అయిన శంకర్రావు చలించకుండా అన్నిటికీ అతీతంగా ఓ నవ్వు నవ్వి విన్నకుండా వుండిపోయాడు.

లేని అందాలకి మెలికలు తిరుగుతూ, సినిమాలోలాగా నవలల్లోలాగా... గారాలుపోతూ... హావభావాలు ప్రదర్శిస్తూ చిరుకోపాన్ని నటిస్తూ... ఇంకా ఏదో చెప్పుకుపోతోంది శోభ.

''నా భార్య సంస్కారం గురించి... నువ్వు నువ్వా నాతో మాట్లాడేది... నీకంటే అన్ని విధాల ఉన్నతమైంది. ఆమెపేరు ఎత్తే అర్హతకూడా నీకు లేదు'' సాలోచనగా అనుకున్నాడు లీవ్ లెటర్ ఇచ్చి వెళ్లిపోతున్న ఆమె హొయలు చూస్తూ వెగటుగా...

ఇంటికి రాగానే భార్యమీద ఎగిరాడు. ఏం తిట్టిందో తెల్సుకోవాలన్నట్లు. ''ఎంత తోస్తే అంతేనా? ఆఫీసుకి ఫోన్‌చేసి తిట్టడానికి అదేమైనా వంటిల్లనుకున్నావా?''

''అంటే... నేను... నేనేమైనా పిచ్చిపీనుగనా? వంటింట్లో గిన్నెల్ని, చెంబుల్ని తిడుతున్నానా? ఏమిటి మీ ఉద్దేశ్యం? నాకేం పిచ్చికాదు. అవసరం గనుకనే తిట్టాను. ఏం? మీతో కల్సి తిరగడానికి పనికొస్తుందిగానీ.. తద్దినం పెట్టడానికి పనికిరాదా? ఆ మాటే అడిగాను. రేపు అత్తగారి తద్దినం వుంది. వచ్చి మడిగట్టుకో అన్నాను. తప్పా? కాస్త పొద్దున్నే వస్తే మరీ మంచిదని చెప్పాను. సాయంత్రందాకా వుండి గారెలు అవీ తిని మరీ వెళ్లమన్నాను. కావాలంటే మొగుడికీ పిల్లలకీ పట్టుకెళ్లమన్నాను. ఏం? మిమ్మల్ని వెంటేసుకు తిరగ్గా లేంది, వచ్చి తద్దినం పెడితే తప్పా? రోషం... రోషం వచ్చింది పాపం!

అయినా, తద్దినాలు మాసికాలు పెట్టడానికి, రోగాలు, రొష్టులు చూడ్డానికి నేనా?... వెంటేసుకుని సినిమాలు, షికార్లు తిరగడానికి కొందరు, ఇంట్లో పడుండడానికి ఒకళ్లు... దాంతో తిరుగుతున్నారుగనుక దాన్నే వచ్చి తద్దినం పెట్టమనండి. నేను అంత దిక్కులేందాన్నికాను. మా పుట్టింటికి పోతాను...'' అంతకు రెట్టింపు విరుచుకుపడింది.

వస్తున్న నవ్వుని అదుపులో పెట్టుకుంటూ... ''ఇవన్నీ మామూలే'' అనుకుంటూ మౌనంగా వుండిపోయాడు శంకర్రావ్.

''నిజమే రేపు అమ్మ తద్దినం. మనసున్న మనిషిగా ఆలోచిస్తే తను చేస్తున్నది తప్పే. తెలియక కాదు. అదొక బలహీనత.

మర్నాడు తల్లి ఆబ్దీకం... శారద ఎప్పటిలా మడి కట్టుకుని వంటకాలు చేస్తుంటే నిన్నటి ఆమె మాటలు గుర్తొచ్చి నవ్వొచ్చింది శంకర్రావుకి.. ఈమెకున్న లైసెన్సు... ఆమెకెక్కడిది. ఎంతైనా వివాహ బంధం. ఆ బలమే వేరు. పురోహితుల రాకతో ఆ కార్యక్రమాలు, ముగించుకుని ఆలస్యంగానే , అయినా ఆఫీసుకి వెళ్లిపోయాడు. కుక్కతోక వంకరలా... శంకర్రావు. తీరా వెళ్లేసరికి శోభ రాలేదు. ఫోను బాధ ఇంకా తగ్గినట్లు లేదనుకున్నాడు. ఐదింటికి ఆఫీసవగానే శోభ ఇంటికి బయలుదేరాడు.

భర్త క్యాంపుకి వెళ్లడంతో ఇంట్లో శోభ ఒక్కర్తే వుంది. పిల్లలు ఆటకని బయటికి పోయారు. అప్పుడప్పుడు అలాంటివి అనుభవమే గనుక శంకర్రావు వస్తాడని ఊహించిన శోభ... ఇంటినీ వంటినీ ప్రత్యేకంగా అలంకరించింది. ఉన్నదాంట్లోనే నీటుగా సర్దిపెట్టింది. ఉన్న రెండు గదులు, తక్కువ సామానుతో, ఎక్కువ విశాలంగా కనబడుతున్నాయ్. టీపాయ్‌మీద ఓ ఇంగ్లీషు

## మూడ్‌కోసం



మూడ్ రావడంకోసం ఒక్కొక్కరు ఒకే పద్ధతిని అలవాటు చేసుకుంటారు. ఆంగ్ల రచయిత 'ర్నెస్ట్ హమ్మింగ్‌వేగారికి కూడా ఓ వింత అలవాటు వుంది. ఈయనకు మూడ్ రావాలంటే ఓ పెన్సిల్ తీసుకుని చెక్కడం ప్రారంభిస్తారు. అలా చెక్కుతూనే ఉంటారు. అలా చెక్కగా చెక్కగా రెండు మూడు పెన్సిళ్లు అయ్యేసరికి ఈయన బుర్రకో మంచి ఆయిడియా, రాయాలనే మూడ్ వచ్చేస్తాయి. ఫినిష్ వాతి రచనా ప్రవాహం గంగానదిలా సాగిపోతుంది. శభాష్! బుర్రకోబుద్ధి, జిహ్వాకోరుచి అంటే ఇదే మరి...!

ఎం. రజనీశకుంతల (సికింద్రాబాద్)

పత్రిక... ఫ్లవర్‌వాజ్‌లో అప్పుడే కోసి పెట్టిన పూలు... పక్కనే వున్న అల్మైరాలో నీటుగా సర్దిన కొన్ని పుస్తకాలు... మరికొన్ని బొమ్మలు... రెండు గదులకీ మధ్య గుమ్మానికి, ఇస్త్రీ మడత కర్టెను... ఎవ్వరూ లేరు.

''పిన్‌డ్రాప్ సైలెన్స్'' బూట్లు కాస్త చప్పుడు చేసుకుంటూ వెళ్లి కుర్చీ జరుపుకుని కూర్చుంటూ పుస్తకం చేతిలోకి తీసుకున్నాడు. కావాలనే కర్టెన్ పక్కనే వున్నట్టుంది. వెంటనే తొంగించుకుని వచ్చింది.

''అయిందా తద్దినం...?'' మూతి మూడు వంకర్లు తిప్పింది.. వ్యంగ్యంగా అసహ్యంగా తెచ్చిపెట్టుకున్న ఫేషనుతో.

ఎందుకో వెగటుగా అనిపించింది శంకర్రావుకి. ఏదో వయ్యారాలు పలికించాలన్న తాపత్రయం జారిపోతున్న సిల్కుచీర... ఎగిరెగిరి పడుతున్న తలంటుకున్న జుట్టు. లిప్‌స్టిక్ పెదవులు... ప్చ్! ఈ రోజెందుకో... అసలే అమ్మ తద్దినం. ఆవిడ జ్ఞాపకాలతో అలసటగా వుంది. నాల్గురోజులు కల్సి తిరిగిన పాపానికి... అసంకల్పితంగానే వచ్చాడు. కానీ ఈ నాటి అందం వెగటనిపిస్తోంది.

అమ్మ ఆత్మకి శాంతి కలగాలని... పెద్ద కొడుకుగా వేదమంత్రాల మధ్య తను తర్పణం వదిలాడు. అవ్యాజమైన ప్రేమ వాత్సల్యాలను విరజిమ్మే అమ్మ ఇకలేదు, అనుకుంటే గుండెల్ని పిండుతున్న బాధ... నిజానికి తను, భార్య దగ్గరకూడా ఈరోజు చాలా నియమంగా వుండాలి. మరి... మరెందుకిలా వచ్చాడు.

''ఏంటి శంకర్ ఆలోచిస్తున్నారు. రోజూకంటే అందంగా వున్నానా! మీ ఆవిడ ఫోనుకి అలిగి మాట్లాడదనుకుంటున్నారా'' వంపులు తిరుగుతూ ముద్దు ముద్దుగా అడిగింది శోభ.

భుజంమీదుగా చెయ్యి వేసి... అట్నుంచి టిఫిన్ ప్లేటుని అందిస్తూ అలవాటైన చెయ్యే అయినా ఈ రోజెందుకో కొత్తగా అనిపించింది. ఈ గాజుల చప్పుడు... శారద చేతి గాజుల సవ్వడి... ఆమె పాదాల నడ ధ్వని... ఊహూ... ఆ శ్రవణానందమే వేరు...

ఆమె ప్రశ్నకి తేరుకుని... అబ్బే! నువ్వు... నువ్వాఫీసుకెందుకు రాలేదని?.. నసిగాడు బలవంతపు నవ్వు తెచ్చుకుంటూ.

''నేను రాలేదుగనుకే మీరొచ్చారు. మిమ్మల్ని రప్పించాలంటే ఇదొక్కటే మార్గం'' అదేదో ఘనకార్యం సాధించినట్లు గర్వంగా తల విదిలించింది.

ఓ వయసు దాటిన ఇల్లాలుగా ఆమె ప్రవర్తన... ఓ విధంగా ఏవగింపు కలిగించింది. అయితే అందుక్కారణం తను... తనలాంటి మగవాడు. రోజూ ఆనందాన్నిచ్చే ఆమె పొందు... ఈరోజు ఆలోచింపజేస్తోంది. ఎందుకు? ఎందుకిలా..

''ఇప్పుడే లేటుగా తిని వచ్చానుగా... కాస్త టీ తీసుకురా... చాలు.'' అనునయంగా అన్నాడు భుజంమీదుగా వున్న ఆమె చేయిని నెమ్మదిగా తొలగిస్తూ.

అయిష్టాన్ని అభినయిస్తూ వంటగదిలోకి వెళ్లింది.

వయోభేదంవల్ల వన్నె తగ్గినా, వంపులు తరగని శారద... సుకుమారంగా కదిలే కదలని వాలుజడ... సాదా చీరలో కనిపించే సాధారణ గృహిణి. గాజుల గలగల, సన్నని చిరుగజ్జెల సవ్వడి... నిజానికి ఆమెకి... ఆమెకేం తక్కువ? అనాకారి కాదే. సంస్కారం లేనిదీ, చదువురానిదీ... అసలే కాదు. ఆమెని అభిమానించి, గౌరవించి, ఆదరించేవాళ్లు తనకంటే అన్ని విధాల ఉన్నతులు ఎందరో వున్నారు. తనకా సంగతి తెల్సు. వాళ్లుగానీ, ఆమెగానీ... ఎందుకిలా ప్రవర్తించలేదు? ఏది సంస్కారం? ఏది ప్రేమ?''

''ఈరోజెందుకో చాలా పరధ్యానంగా వున్నారు.. పలకరిస్తేకాని పలకడంలేదు. బహుశా అమ్మగారి జ్ఞాపకాలేమో...'' టీ కప్పు అందిస్తూ అడిగింది శోభ.

''అవునుకదా... ఈరోజంతా అమ్మ జ్ఞాపకాలే. ఎంత ప్రయత్నించినా మరుపురావడంలేదు. పైగా లేట్‌మీల్స్. రేపు కలుద్దాం. బై'' అంటూ ఖాళీ కప్పు టీపాయ్‌మీద పెట్టి లేచాడు.

ఏదో ఊహించుకున్న శోభ... ఎంతో నిరాశగా... చెయ్యి ఊపుతూ వుండిపోయింది.

''అవునూ... శారదకంటే ఏరకంగా ఈమె ఎక్కువని? అందరూ స్త్రీలే అయినా పరాయి స్త్రీ ఆకర్షణకి లోనుకావడం కొందరి బలహీనత. ఇంటి పనులతో అలసిపోయిన భార్య ప్రత్యేక అలంకరణలకి అంత ప్రాముఖ్యతనివ్వకా? అలవాటు పడి వుండడంవల్లనా?'' ఇలా బయటి ఆకర్షణలు వెతుక్కోవడం... ఎందుకో... ఎందుకో... అన్నివిధాలా అనుకూలవతి అయిన శారదని కాదని... మనసు ఎదురుతిరుగుతోంది. ఓ ఇంటి యజమాని భర్తగా, తండ్రిగా, తాతగా అందర్నీ సక్రమ మార్గంలో నడిపిస్తూ, నీ ధర్మాన్ని నువ్వు నిర్వర్తించక... వినాశకాలే విపరీత బుద్ధిః... అన్నట్లు ఏమిట్రా? ఈ వయసులో నీకీ వికారాలు?'' అని తల్లి పదేపదే హెచ్చరిస్తున్నట్లు అనాలోచితంగానే ఇల్లు చేరుకున్నాడు శంకర్రావ్.... తను ... తను వెంటనే మరో కంపెనీకి మారిపోవాలి... దృఢంగా అనుకుంటూ...



